జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 15 | జులై | 2026 ◆ పేజీలు : 8



# మున్నేరు పరిరక్షణ గోడ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- డ్రైనేజీ డిజైన్‌ను తక్షణమే ఖరారు చేసి పూర్తి కార్యాచరణ నివేదిక ఇవ్వాలి
- పెండింగ్‌లో ఉన్న రెండు స్ట్రెచ్‌లలో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- మున్నేరు పరిరక్షణ గోడ నిర్మాణం, భూ సేకరణ, లేఅవుట్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



2 లో...

# తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఎమ్మెల్యే రాగమయి సేవలు

- చిరస్థాయిగా నిలిచిపోయేలా సేవలు
- బుగ్గపాడు లో చిన్నారులకు ఎలక్ట్రిక్ ఆటో బహూకరణ



**సత్తుపల్లి జూలై14 (ప్రజాజ్యోతి)** సేవ దృక్పథం, పదిమందికి మంచి చేసి,మంచి పేరు సంపాదించుకోవాలని తపన, ఏ పని చేసిన స్థిరంగా ఉండేలా వినూత్నంగా ఆలోచించే మనసు, సహాయ సహకారాలు పదిమందికి మెచ్చుకునేలా,సమాజానికి గుర్తుండేలా రాష్ట్రంలో ఎవరు చేయనటువంటి సహాయం, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం వినూత్నమైన పద్ధతిలో చిన్నారులకు సహాయం చేసి, సమాజంలో సుస్థిర గుర్తింపు తెచ్చుకున్న ఘటన మంగళవారం, మండల పరిధిలోని బుగ్గపాడు లో జరిగింది. ఆ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో చిన్నారులు ఎక్కువగా ఉన్నట్టు గమనించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు, పిల్లల కోసం డిఫరెంట్ గా ఆలోచించి వారికి ఏ విధంగా సహాయం చేయాలో స్థిర నిర్ణయం తీసుకొని, మెగా ఫుడ్ పార్క్ లో నూతన ఆక్వా దీపక్ కంపెనీ వారితో మాట్లాడి,బడి పిల్లలకు ట్రాన్స్పోర్ట్ కోసం ఒక ఆటో కావాలని వారికి విన్నవించగా,ఆమె మాట ప్రకారం

మిగతా 2 లో...

- పిల్లలపై అధిక భారం పెడుతున్న ప్రైవేట్ పాఠశాలలు
- చదువు తక్కువ, పుస్తకాల బరువు ఎక్కువ
- అధిక బరువుతో అనారోగ్యానికి గురవుతున్న పిల్లలు
- అధిక పుస్తకాలు ఇచ్చి అధిక డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు
- బయట మార్కెట్ కంటే ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలకు అధిక డబ్బులు వసూళ్లు
- ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు
- ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి
- కోరుతున్న మండల ప్రజలు

7 లో..



# ప్రైవేట్ పాఠశాలల్లో... పుస్తకాల మోత బరువు

బోనకల్, ప్రజాజ్యోతి

పిల్లలు చిన్న వయసులోనే అధిక బరువున్న పుస్తకాల సంచులు మోయడం అనేది వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అసలు స్కూల్ బ్యాగ్ బరువు ఎంత ఉండాలన్న విషయాన్ని ప్రైవేట్ పాఠశాలలు తెలుసుకోవాలి. ప్రస్తుత రోజుల్లో బడి పిల్లలు స్కూల్ కి పుస్తకాల సంచులు మోసుకెళ్తున్నారో...బియ్యం బస్తాలు మోసుకొని వెళ్తున్నారో అర్థం కానీ పరిస్థితులు ఉన్నాయి.

## ఎస్ఐఆర్ లో స్వీకరించిన ఫారాలను నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి

- ఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్ లను సకాలంలో బీఎల్ఓ లకు అందజేయాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పాలేరు ఆర్.సీ జూలై14 ప్రజాజ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని

మిగతా 2 లో...

## పోక్సో కేసుల్లో ... దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేయాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి అభియోగపత్రాన్ని నిర్ణీత గడువు లోగా న్యాయస్థానంలో సమర్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ అధికారుల నేరసమీక్ష సమావేశం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేర విచారణలో నిందితులకు శిక్షల శాతం పెరగడం అత్యంత ముఖ్యమని, దీనికోసం

మిగతా 2 లో...

## తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఎమ్మెల్యే రాగమయి సేవలు



(మొదటి పేజీ తరువాయి...)

మంగళవారం ఎలక్ట్రిక్ ఆటోను అందజేశారు. ఆమె బుగ్గపాడు ప్రీ ప్రైమరీ పిల్లలకు బహుకరణగా అందించి, పాఠశాలకు బడి పిల్లలకి తీసుకొచ్చే విధంగా, మళ్లీ ఇంటికి తీసుకెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. ఈ విధంగా ఆమె సహాయం చేయటం ప్రభుత్వ పాఠశాలకు రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా వినూత్నంగా ఆలోచించి, పిల్లల కోసం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రతి ఒక్కరు ఆమెను అభినందిస్తున్నారు. ఎవరు చేసినా తాత్కాలికంగా మాత్రమే చేస్తారు గాని,ఇలా పర్మినెంట్గా చేయటం వారి మట్టా కుటుంభం నుంచే వచ్చింది అనటానికి నిదర్శనంగా ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా కుటుంబం కొన్ని సంవత్సరాల నుంచి సేవలు చేస్తుందని, ఈ విధంగా పిల్లలకు చేయటం చాలా ఆనందంగా ఉందని, సేవ చేసినప్పుడే తృప్తిగా ఉంటుందని, పదిమంది మంచి కోసం కచ్చితంగా అండగా ఉంటానని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడి సెంటర్ వెళ్లి పిల్లలతో గడిపి, ఏమేం పెడుతున్నారని వివరాలు అడిగి తెలుసుకుని,వారికి బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వరరావు, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ నాయకులు గోపాలరావు,రవీంద్రబాబు,కీసర రాంబాబు,మల్లె మొగ్గలు వేణు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరావు,వివిధ కమిటీల అధ్యక్షులు, మహిళలు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ లో స్వీకరించిన ఫారాలను నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు, బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వంద శాతం ఫారాల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజూ బీఎల్ఓల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు పరిరక్షణ గోడ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- డ్రైనేజీ డిజైన్‌ను తక్షణమే ఖరారు చేసి పూర్తి కార్యాచరణ నివేదిక ఇవ్వాలి
- పెండింగ్‌లో ఉన్న రెండు స్ట్రెచ్‌లలో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- మున్నేరు పరిరక్షణ గోడ నిర్మాణం, భూ సేకరణ, లేఅవుట్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మున్నేరు పరిరక్షణ గోడ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, భూసేకరణ,డ్రైనేజీ,లేఅవుట్ అభివృద్ధి, తదితర అంశాలను నిర్దిష్ట గడువుల్లోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ మున్నేరు పరిరక్షణ గోడ నిర్మాణ పనుల పురోగతి,ఎన్ఎస్పీ భూముల్లో లేఅవుట్ అభివృద్ధి, డ్రైనేజీ డిజైన్,భూసేకరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎన్ఎస్పీ భూముల్లో లేఅవుట్ అభివృద్ధికి సంబంధించి అధికారులు అప్రోచ్ రోడ్డు, వంతెన నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించారని,అయితే జాతీయ రహదారుల శాఖ ఇంజినీర్ సూచించిన విధంగా నాలుగు లేన్ల రహదారి ఏర్పాటుపై సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి,సవరించిన తుది ప్రతిపాదనను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.మున్నేరు పరిరక్షణలో భాగంగా చేపడుతున్న డ్రైనేజీ వ్యవస్థ రూపకల్పనను అత్యవసరంగా ఖరారు చేయాలని సూచించారు.ప్రధాన డ్రైన్లు, ఉప డ్రైన్లు ఎక్కడ ఉంటాయి, ఆయా డ్రైన్ల ద్వారా నీరు ఎక్కడికి మళ్లించబడుతుంది, మొత్తం డ్రైనేజీ నెట్‌వర్క్ ఎలా పనిచేస్తుందనే అంశాలతో కూడిన సమగ్ర సాంకేతిక నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.భూసేకరణ పెండింగ్‌లో ఉన్న ప్రాంతాలు మినహా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్న రెండు స్ట్రెచ్‌లలో పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. లేఅవుట్ అభివృద్ధి వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను పూర్తిగా వివరించి, సానుకూల దృక్పథం ఉన్న భూ యజమానులతో వెంటనే చర్చలు ప్రారంభించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల్లో అపోహలు తొలగేలా పూర్తి అవగాహన కల్పిస్తూ పరస్పర విశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.మతపరమైన నిర్మాణాలు,శ్మశానవాటికలు వంటి సున్నితమైన అంశాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా సామరస్యపూర్వకంగా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.శాఖల మధ్య సమన్వయంతో పనులు ముందుకు సాగాలని,సాంకేతిక అంశాలు, భూసేకరణ,నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.వెంకటేశ్వర్లు,ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్,ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ, పీఆర్ ఇఇ మహేష్‌బాబు, వివిధ శాఖల ఈఈలు, డీఈలు, ఖమ్మం అర్బన్ తహశీల్దార్లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పకడ్బందీ దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, పోలీసు–ప్రాసిక్యూషన్ సమన్వయం అవసరమన్నారు. కొత్త చట్టాల ప్రకా రం నిర్ణీత గడువులోగా ట్రయల్ పూర్తి చేయాలని, సాక్షులు భయపడకుండా భరోసా కల్పిస్తూ న్యాయస్థానానికి హాజరయ్యేలా చూడాలన్నారు. ఎన్డీపీఎస్ కేసులో న్యాయస్థానంలో నేరాన్ని రుజువు చేయడానికి ఆయా కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజా యి, మాదకద్రవ్యాల స్వభావం, పరిమాణాన్ని శాస్త్రీయంగా నిర్ధారించే ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ నివేదిక ప్రధాన ఆధారమని అన్నారు.అదేవిదంగా జిల్లాలో గంజా యి రవాణా, విక్రయాలను అరికట్టడానికి స్పెషల్ దృష్టి పెట్టాలని, ఈగల్ బృందాలు,టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసుల సమన్వయంతో మూలలను కనిపెట్టాలని అన్నారు. ఆ వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.చోరీల నివాణకు, దొంగిలించబడిన సొత్తును బాధితులకు తిరిగి అప్పగించడానికి పోలీసులు సాంకేతికతను ఉపయోగిస్తూ రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలా ని, నిందితుల గుర్తింపు,రికవరీ వేగవంతం చెయాలన్నారు.విచారణలో భాగంగా ప్రతి కేసు ను సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ సాక్ష్యాలను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు.శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ నేరాలు జరిగిన తరువాత స్పందించడం కంటే ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడమే సమర్థవంతమైన పోలీసింగ్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.శాంతిభద్రతలు,నేరాల ధోరణి, పోలీస్



స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లు లేదా బ్లాక్ స్పాట్‌లలో ప్రాణనష్టాన్ని నివారించడానికి రోడ్డు భద్రతా చర్యలు, ఇంజనీరింగ్ మార్పులు, కఠినమైన ట్రాఫిక్ నియంత్రణలు చాలా ముఖ్యన్నారు. ప్రమాదకర మలుపులు, కూడళ్ల వద్ద స్పష్టమైన సైన్‌బోర్డులు, బ్లింకర్స్,స్పీడ్ బ్రేకర్లు, రంబిల్ స్ట్రిప్స్, గరిష్ఠ వేగపరిమితి సూచికలు పెట్టడం, రాత్రి సమయంలో స్పష్టత కోసం సోలార్ లైట్లు, వీధి దీపాలు మెరుగు పరచడం.గుంతలను పూడ్చడం, జారుడు రోడ్లకు తగిన గుర్తులు వేయడం వంటి చర్యలు సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు వసుందర యాదవ్,రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, ఫణిందర్, నర్సింహారావు ,సర్వర్, సత్యనారాయణ ,సాంబరాజు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్య

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** తెలంగాణలో అక్రెడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా జర్నలిస్టుల పిల్లలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, వివిధ పత్రికలు, చానళ్ళల్లో పని చేస్తున్న అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదించుకోలేకపోతున్నారని అన్నారు.జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతునలను దృష్టిలో పెట్టుకొని వారి పిల్లలకు అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా అన్ని గురుకుల విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు సీట్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇవ్వాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.




### »» జర్నలిస్టుల పిల్లలకు గురుకులాల్లో ప్రత్యేక కోటా

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించే విషయాన్ని పరిశీలిస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా అన్నారు.జర్నలిస్టుల పిల్లలకు ఏ రాష్ట్రంలోనైనా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను ఇస్తున్నట్లయితే దాని వివరాలు ఇవ్వాలని ఆమె ఫెడరేషన్ ప్రతినిధులను కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిశీలిస్తానని చెప్పారు.రాష్ట్రంలో అత్యుత్తమంగా నడుస్తున్న గురుకుల విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా కింద సీట్లు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు.ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచెం శ్రీనివాస్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వి. రవికుమార్ తదితరులున్నారు.

# ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు, ఆయాలకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**కారేపల్లి, జూలై 14, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లుగా నియమితులైన అభ్యర్థులకు మంగళవారం నియామక పత్రాలను వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన విద్యను చిన్న వయస్సు నుంచే అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం ద్వారా చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందడంతో పాటు వారి మానసిక, సామాజిక, భావోద్వేగ శారీరక వికాసానికి బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత నాణ్యమైనదిగా తీర్చిదిద్దుతూ తెలంగాణను విద్యా రంగంలో దేశానికి ఆదర్శంగా నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, తమ సేవల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ, బీసీ సెల్ నాయకులు బోళ్ళ రమేష్, కిసాన్ సెల్ నాయకులు కడియాల సుధాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల పోరాట 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- మంగాపురం తండాలో పోస్టర్ ఆవిష్కరణ





**నెలకొండపల్లి, జూలై 14 ప్రజా జ్యోతి:** రాబోయే రోజుల్లో గిరిజన హక్కుల రక్షణే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారం కోసం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర గిరిజన 3వ మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి పాల్తియ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిధిలోని మంగాపురం తండా గ్రామంలో ఈ నెల 18, 19 తేదీలలో జరగనున్న మహాసభల గోడపత్రిక (పోస్టర్)ను ఆయన గిరిజన నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల్తియ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పాలకుల నిర్లక్ష్యం వల్ల నేటికీ గిరిజన తండాలు కనీస వసతులకు దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూముల సమస్యలు, అటవీ హక్కుల చట్టం సంపూర్ణ అమలు, గిరిజన విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాల సాధన కోసం ఈ మహాసభల్లో కీలక తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సబ్బండ వర్గాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో జరిగే ఈ పోరాట మహాసభలకు నేలకొండపల్లి మండల పరిధిలోని గిరిజనులు, యువకులు, హక్కుల పోరాట యోధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గిరిజన సమైక్య మండల నాయకులు భూక్యా రాములు, గుగులోతు వేంకటేశ్వర్లు, భూక్యా అంజయ్య, భూక్యా వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# గుడిసెలు, టార్పాలిన్ ఇళ్ల పై సర్వే



**నేలకొండపల్లి, జులై 14 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గుడిసెలు, టార్పాలిన్ కప్పుకున్న ఇళ్లలో నివసించే వారి వివరాల పై సర్వే ప్రారంభించారు. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం, చెరువుమాధారం గ్రామాలలో మంగళవారం ఎంపీడీఓ యం.యర్రయ్య ఇంటింటా సర్వే చేపట్టారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి....వివరాలు'అడిగి తెలుసుకుంటున్నారు. వారు ఎన్ని ఏళ్లగా ఆ ఇండ్లలో నివాసం ఉంటున్నారు..వారు ఎల్–1 జాబితా లో కాకుండా ఎల్–2 లో ఎందుకు నమోదైయ్యారు. అందుకు గల కారణాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు.... ప్రభుత్వం ఆదేశాల మేరకు గుడిసెలు, టార్పాలిన్ కప్పిన ఇళ్లలో ఉంటున్న వారి వివరాలను సేకరణ " కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాలలో సర్వే చేపట్టి నివేదికను జిల్లా అధికారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపిన రైళ్లను పునర్దించాలని వినతి



**కారేపల్లి, జులై 14 ప్రజా జ్యోతి :** కరోనా సమయంలో నిలిపివేసిన పలు రైళ్లను ప్రారంభించాలని డిఆర్ఎమ్ కు తెలపడతో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి రైల్వే స్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) డాక్టర్ గోపాలకృష్ణ సందర్శించారు. సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానికులు డిఆర్ఎం ను కలిసి గతంలో నిర్విరామంగా కొనసాగిన డోర్నకల్, కొత్తగూడెం పలు రైళ్లను కరోనా సమయంలో రద్దు చేశారని, తిరిగి వాటిని ప్రారంభించాలని డిఆర్ఎం కు విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గోపాలకృష్ణ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంత రం స్టేషన్లోని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాలను, అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఉన్నంతలో సౌకర్యాలను మెరుగుపరచుకోవాలని, ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలను అందించాలని రైల్వే అధికారులకు సూచించారు. తదుపరి రెండవ రైల్వే లైన్ పనులను సైతం పరిశీలించారు.

# 42 వ డివిజన్లో 3000 ఓటర్స్ కి ఆన్లైన్ ప్రక్రియ పూర్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం 42 డివిజన్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారములు పూర్తిచేసే కార్యక్రమం లో బి ఎల్ ఏ లు పూర్తిగా టైం కేటాయించి ఈరోజు వరకి మూడు వేల ఓట్లకి ఆన్లైన్ పూర్తి చేయడం జరిగినది డివిజన్ ఓట్లు మొత్తం 4862 ఓట్లు ఎన్నిమొరేషన్ ఫార్మ్స్ 4000 ఫార్మ్స్ ఓటర్స్ తీసుకోవడం జరిగినది ఇందులో 3000 మందికి ఓటర్స్ కి ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగినది ఇంకా సుమారు ఫార్మ్స్ కలెక్ట్ చేయవలసి ఉన్నది 42 వ డివిజన్ బిఎల్ఎలు ప్రతి ఇంటికి వెళ్లి మిగతా పాములు కూడా రెండు మూడు రోజుల్లో మిగతా పత్రాలు కంప్లీట్ చేయడం జరుగుతది. గత రెండు నెలల నుంచి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మ్యాపింగ్ నుంచి ఈరోజు వరకు ప్రతి ఇంటికి వెళ్లి చేయడం జరిగింది. కాబట్టి ఈ విధంగా 3000 పత్రములు ఆన్లైన్ చేయడం జరిగినది. మంగళవారం ఖమ్మం నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ ఇన్చార్జి కమతం మురళి గారు జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఎండి ఖాదర్ బాబాగారు మాజీ మేయర్ పూనుకోలు నీరజ ఈ కార్యక్రమాన్ని పరిశీలించి బిఎల్ఏల పనితీరుని ప్రశంసించినారు ఇదేవిధంగా కష్టపడి పని చేయండి రానున్న రోజుల్లో ఈ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని తెలియజేశారు.

# ఘనంగా బీసీ నాయకుడి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూలై14(ప్రజా జ్యోతి)** బీసీ ఉద్యమ నేత, ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా మాట్లాడుతూ ఉద్యమంలో ముందు ఉండి, జన సమీకరణ కోసం పోరాటం చేసే వ్యక్తి మన శ్రీనివాస్ అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, విరివాడ నాగభూషణం, జక్కుల ప్రభాకర్, దండు ఆదినారాయణ, బీసీ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బైబిల్ మిషన్ సేవకుని కుటుంబానికి చేయూతగా బొంతు సుమలత

- 50 కేజీల బియ్యం వితరణ

**సత్తుపల్లి జూలై14 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఇటీవల బైబిల్ మిషన్ సేవకులు వరకా యేసు రత్నం అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందినారు. ఆయన దశదినకర్మ మంగళవారం కావడంతో, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత 50 కేజీల బియ్యాన్ని బైబిల్ మిషన్ సేవకుని కుటుంబానికి వితరణగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ, కాలనీ ప్రజలు తన కుటుంబ సభ్యులను సంతోషాల లోనే కాకుండా, బాధల్లో కూడా పాలుపంచుకొని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ విధంగా నిరుపేద కుటుంబానికి సహాయం చేయటం పట్ల, పలువురు ఆమెను అభినందించారు. కాంగ్రెస్ సభ్యులు ఉన్నారు.



## ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఎస్ ఐ ఆర్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కమర్తపు మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా మరియు జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్ తో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరి హక్కు అని ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికుని వలె పనిచేసి ప్రతి పౌరుని ఓటు హక్కు జాబితాలో చేర్పించచడానికి అధికారులతో కలిసి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్,ముక్రం అలీ ఖాన్, 38 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ షోకత్ అలీ , సర్ధార్ ,కైసర్ ,సలిం , జానీ మరియు తగదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్జేసీ (బాలికల) కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై న్యాయ అవగాహన

- పి దేవి మానస



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి. దేవి మానస ఆధ్వర్యంలో ఖమ్మం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ ఎస్ఆర్జేసీ (బాలికల) కళాశాలలో ర్యాగింగ్ నివారణపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని,ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వివరించారు. విద్యార్థినులు ఎటువంటి వేధింపులకు గురైనా వెంటనే కళాశాల యాజమాన్యానికి, యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యాసంస్థల్లో సురక్షితమైన,స్నేహపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.అనంతరం విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి సందేహాలను నివృత్తి చేశారు.యువతులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య,నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా శీతల సంబరాలు

- బంజారా తండాల్లో దాటుడు సంబురాలు
- సాంప్రదాయ ఆట పాటలతో వెల్లి విరిసిన ఆనందం

**నెలకొండపల్లి, జులై 14 ప్రజా జ్యోతి:** నెలకొండపల్లి మండల వ్యాప్తంగా బంజారా గిరిజన తండాల్లో మంగళవారం శీత్లా పండుగ (దాటుడు) సంబురాలు ఘనంగా నిర్వహించారు. తమ గ్రామ దేవత అయిన శీత్లా భవాని మాతకు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ నైవేద్యాలు సమర్పించారు. వర్షాకాలంలో పశువులు వ్యాదుల బారిన పడకుండా ఉండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, తండా సుబిక్షంగా ఉండాలని, తండ వాసులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని శీత్లా భవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ రోజున గిరిజనులు ధాన్యపు గింజలతో వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించడం అనాది నుండి ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిపారు. పూజ కార్యక్రమం అనంతరం డప్పు దరువుల నడుమ బంజారా మహిళలు, పురుషులు తమ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ, ఆట పాటలతో ఆనందోత్సాహాల నడుమ ఈ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధా కృష్ణమూర్తి, గోబ్రియా నాయక్, భూక్య సితియా నాయక్, తేజావత్ మోహన్ రావు, మల్లికార్జునరావు, తేజావత్ కోటేశ్వరరావు, రిటైర్మెంట్ కండక్టర్ రమణ, తండా పెద్దలు,





మహిళలు, యువకులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు ఇచ్చిన హామీలలో విఫలమైన ప్రభుత్వాలు

- ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్




**బోనకల్, జులై 14 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బిజేపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలకు ఇచ్చినప్పటికీ, ఆచరణలో విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల మహాసభను కలకోటలో మంగళవారం నిర్వహించారు. మహాసభ ప్రతీకగా ఏఐవైఎఫ్ యువజన సంఘ జెండాను మాజీ యువజన నాయకులు ఆకెన పవన్ ఎగురవేశారు. ముందుగా ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తోట రామాంజనేయులు, బెజవాడ రవి బాబులు మాట్లాడుతూ... యువజన సమస్య పరిష్కారానికి, విద్య, ఉపాధి హక్కుల సాధనకు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు, ప్రజాస్వామ్య, లౌకిక భారత నిర్మాణానికి కొత్త కార్యచరణ అఖిల భారత యువజన సమాఖ్య అనునిత్యం పోరాడుతుందన్నారు. రానున్న రోజుల్లో మరింత యువజన సమస్యల పరిష్కారానికి పోరాటానికి సన్నద్ధమవ్వాలని కోరారు. అనంతరం ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి చింతల రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, కాంట్రాక్టీకరణ, ఔటిసోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ శాశ్వత ఉద్యోగ అవకాశాలను కుదిస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, ప్రభుత్వ రంగ ప్రవేటీకరణ, నియామకాలలో జాడ్యం, విద్యా, వైద్య రంగాల వాణిజ్యకరణ యువత భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడం, ఎన్నికల హామీలను వేగవంతం చేయడం, ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయడంలో ఆశించిన పురోగతి సాధించలేదని విమర్శించారు. యువతకు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చేలా ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక చేపట్టాలని డిమాండ్ చేశారు. బోనకల్ మండలం విద్యా, రాజకీయ చైతన్యానికి కేంద్రంగా ఉన్నప్పటికీ, యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో హాస్టళ్లలో మౌళిక సదుపాయాల కొరత, గ్రంథాలయాల అభివృద్ధి లోపం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల కొరత, క్రీడా సదుపాయాల లోపం, నిరుద్యోగ యువతకు ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. జిల్లా పరిశ్రమల్లో స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం, జిల్లా కేంద్రంలో ఆధునిక యువజన అభివృద్ధి కేంద్రం, స్టడీనరి )ల్ కెరీర్ గెడెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ తరువున డిమాండ్ చేస్తున్నామన్నారు. యువత, నిరుద్యోగులు,విద్యార్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్ ఎన్నడు ప్రస్తావించలేదని ఎద్దేవా చేశారు. ఆగష్టు మొదటి వారంలో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలు జరగున్నాయని అన్నారు. ఈ మహాసభలకు యువజన నాయకులు, బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర నాని, సంఘం నాయకులు కోసూరి అభి, వంగాల ఆంజనేయులు, జక్కుల నిఖిల్, సిహెచ్ రాజ్ కుమార్, మాతంగి వినయ్, వంగాల శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ రాష్ట్ర నాయకులు మోహన్ రావు సతీమణి కాంతమ్మ మృతి

- నివాళులర్పించిన పోతినేని,నున్నా

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు సతీమణి కాంతమ్మ(45) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.కాంతమ్మ మృతదేహంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శిలు నున్నా నాగేశ్వరరావు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రావు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతురాలికి భర్త,ఇద్దరు కుమారులు ఉన్నారు.కాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు మామిండ్ల సంజీవ్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్,యర్రా శ్రీను,జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్,దొంగల తిరుపతిరావు,ఎస్కే.మీరా సాహెబ్,ఎండీ.జబ్బార్,షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను,నెల్లూరి వీరబాబు,సీఐటీయూ నాయకులు మూ దాం శ్రీనివాసరావు,దోనోజు లక్ష్మయ్య,తిరుమల చారి,బండారు యాకయ్య,పగిడికత్తుల నాగేశ్వరరావు,నందిగామ కృష్ణ,కోటి శ్రీనివాసరావు,కళ్యాణ్,ఏటుకూరు ప్రసాద్ రావు,భూక్య నాగేశ్వరరావు,కస్థల ఆంటోనీ,దొడ్డ భారతమ్మ తదితరులు ఉన్నారు.



## ముమ్మరంగా ఎస్ఐఆర్ సర్వే



**ముదిగొండ జులై 14(ప్రజాజ్యోతి )** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సువర్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, మాజీ బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మరావు ఈ కార్యక్రమం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలో 800 మందికి పైగా లబ్ధిదారులు గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని సర్వే కేంద్రానికి హాజరై తమ వివరాలను నమోదు చేసుకుని ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి, జిపివో, బిఎల్ఓ, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు సహకరించారు. ఈ సందర్భంగా తోట ధర్మరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్వేలు ఎంతో కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత పత్రాలతో సర్వే కేంద్రానికి వచ్చి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామస్థుల సహకారంతో కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా, ముమ్మరంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# TG20 లీగ్‌లో ఖమ్మం ఏసెస్ రన్నరప్ సహేంద్ర విక్రమాదిత్యను అభినందించిన వడ్డే నారాయణరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడంతో పాటు యువ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా తొలిసారిగా నిర్వహించిన TG20 లీగ్ తొలి ఎడిషన్‌లో అన్విత ఖమ్మం ఏసెస్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి రన్నరప్‌గా నిలిచింది. ఈ విజయంతో ఖమ్మం జిల్లా క్రీడా రంగంలో మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది.టోర్నమెంట్ మొత్తం జట్టు సభ్యులు సమిష్టి కృషితో పోరాడుతూ అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించారు. ప్రతి మ్యాచ్‌లోనూ పోటీ స్ఫూర్తిని కనబరిచిన అన్విత ఖమ్మం ఏసెస్ జట్టు ఫైనల్ వరకు చేరి రన్నరప్‌గా నిలవడం



జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ జట్టులో సభ్యుడిగా ఆడిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తనయుడు సహేంద్ర విక్రమాదిత్య తన ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆయన ఆటతీరు, జట్టు పట్ల చూపిన నిబద్ధత క్రీడాభిమానులను ఆకట్టుకుందని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ TPCC సభ్యులు వడ్డే నారాయణరావు హైదరాబాద్‌లో సహేంద్ర విక్రమాదిత్యను, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సతీమణి శ్రీమతి నందిని విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వడ్డే నారాయణరావు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికలను కల్పిస్తోందని అన్నారు. TG20 లీగ్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అన్విత ఖమ్మం ఏసెస్ జట్టు తొలి ఎడిషన్‌లోనే రన్నరప్‌గా నిలవడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత పట్టుదలతో ఆడి ఛాంపియన్‌గా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే సహేంద్ర విక్రమాదిత్యతో పాటు జట్టులోని ప్రతి క్రీడాకారుడు మరిన్ని విజయాలు సాధించి ఖమ్మం జిల్లా,తెలంగాణ రాష్ట్రానికి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, క్రీడాభిమానులు, అనుచరులు పాల్గొని జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంఈఎఫ్ జిల్లా నాయకులు చెరుకుపల్లి వెంకయ్య చిత్రపటానికి ఘన నివాళి

- **చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు**



**ముదిగొండ జులై 14 (ప్రజా జ్యోతి )**ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఖమ్మం జిల్లా నాయకులు చెరుకుపల్లి వెంకయ్య మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ రాష్ట్ర జిల్లా మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ చెరుకుపల్లి వెంకయ్య మాదిగ మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరపునే కాక ఖమ్మం జిల్లాలో ఎమ్మార్పీఎస్ తరపున వారి సేవలు వర్ణించలేవని వారు లేని లోటు మాదిగ ఉద్యోగుల సమాఖ్య కే కాక మాదిగ జాతికే తీరనిలోటని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా అనేక ఉద్యమ ఘట్టాలలో వెంకయ్య మాదిగ సేవలు మరిచిపోలేనివని ఉద్యమ అవసరాల రీత్యా ఉద్యమకారులకు గాని ఉద్యోగులకు సమైక్య తరపున గాని వెంకయ్య మాదిగ అందించిన సేవలు తనదైన శైలిలో అందించారు. అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యమ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు వెంకయ్య మాదిగ సేవలు మర్చిపోలేనివని తెలియజేసినారు. వెంకయ్య మాదిగ కు సతీమణి సావిత్రమ్మ కుమారుడు చెరుకుపల్లి శివ కుమార్తె ఇందుకుమారి కలరు. వెంకయ్య మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్పి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పగిడికత్తుల ఈదయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు కొలకపాగు వెంకట్రావు మాదిగ గూడూరి వీరస్వామి మాదిగ ముదిగొండ మండల ఇన్చార్జి లంజపల్లి వీరభద్రం మాదిగ ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ మాజీ మండల అధ్యక్షులు కట్టగూరు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల అధికార ప్రతినిధి ఎం రాతి నాగరాజు మాదిగ మాదాపురం గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పడిశాల గురవయ్య మాదిగ ముదిగొండ ఎమ్మార్పీఎసు గ్రామ అధికార ప్రతినిధి కట్టగూరి బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**
- **కూసుమంచి మండలంలో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**పాలేరు ఆర్. సీ జూలై14 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, 100 పడకల ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పురోగతి, నాణ్యత, పనుల వేగంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కూసుమంచిలో విద్య అభివృద్ధికి కీలకమైన జూనియర్ కళాశాల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, నిర్మాణ పనుల్లో నాణ్యతలో రాజీ పడకుండా, ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.పనుల సందర్భంగా అవసరమైన నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని, ప్రతి దశను ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో వైద్యశాఖ, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారులు ఉమామహేశ్వరరావు, బుగ్గయ్య, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరి బాధ్యత డాక్టర్ అవినాష్



**సత్తుపల్లి జూలై14(ప్రజా జ్యోతి)**ఫైలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని,గంగారం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ అవినాష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో సుమారు 105 మందికి ఫైలేరియా రాపిడ్ చేసినారు. ఈ పరీక్షలు చేసినవారిలో ఎక్కడ కూడా పాజిటివ్ రాలేదని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత ముఖ్యమని,దోమలు కుట్టకుండా చూసుకోవాలని, మురుగునీరు నిలవలేకుండా చూసుకోవాలని, మురుగునీటిలో క్యూలెక్స్ దోమ గుడ్లు పెట్టి,అది కుట్టినప్పుడు ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుందని, దీని ద్వారా మనకు బోధకాలు వస్తుందని, పరిశుభ్రంగా ఉంటే ఇలాంటివి సంక్రమించే అవకాశం ఉండదని తెలియజేశారు. గ్రామంలోని ప్రతి 15 మందికి ఈ రాపిడ్ టెస్ట్ చేయటం జరిగిందని, జాగ్రత్తగా పాటిస్తే బోదకాలు వ్యాధి రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష,స్టేట్ ఫైలేరియా ప్రోగ్రాం కన్సల్టెంట్ లక్ష్మణ్, సూపర్వైజర్ రామారావు, ఎల్ టి నరసింహ,కుసుమ, శ్రీనివాస్, లక్ష్మి ఆశాలు ఉన్నారు.

## అన్విత ఖమ్మం ఏసెస్ జట్టుకు సత్కారం

- **స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య**



**ముదిగొండ జులై 14( ప్రజా జ్యోతి )**టీజీ 20 క్రికెట్ లీగ్ తొలి ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన అన్విత ఖమ్మం ఏసెస్ జట్టు తొలిసారిగా ఖమ్మం నగరానికి విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన ఘన విజయోత్సవ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. మల్లు నందిని విక్రమార్క ని ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య మండల జిల్లా కాంగ్రెస్ నాయకులతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

## ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా అభి, ఆంజనేయులు ఎన్నిక



**బోనకల్, జూలై 14 (ప్రజా జ్యోతి):** అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బోనకల్ గ్రామానికి చెందిన కోసూరి అభి, మోటమర్రి గ్రామానికి చెందిన వంగాల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కలకోటలో ఏఐవైఎఫ్ మండల మహాసభను విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభలో వీరితో పాటు ఉపాధ్యక్షులుగా జక్కుల నిఖిల్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వంగాల శ్రీనాధ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, 22 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కోసూరి అభి, వంగాల ఆంజనేయులు మాట్లాడుతూ... యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని తెలిపారు. నిరుద్యోగం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై యువతను చైతన్యపరిచి, ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. మండలంలో ఏఐవైఎఫ్ ను గ్రామస్థాయిలో విస్తరించి, యువతను సంఘటితం చేస్తామని స్పష్టం చేశారు. నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో ఏఐవైఎఫ్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## పిఆర్సి అమలు చేయకపోతే ఉద్యమిస్తాం

- టీఎస్.యుటీఎప్.రాష్ట్ర కార్యదర్శి. నాగేశ్వరరావు



**పాలేరు ఆర్.సి జూలై14 ప్రజా జ్యోతి** తెలంగాణ రెండవ పిఆర్సీ తక్షణ అమలు కోసం ఉద్యమిస్తామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం క్యాంపైన్ నిర్వహించి , ఆయా పాఠశాలల వద్ద జిల్లా కార్యదర్శి మండవ నర్సయ్యతో కలిసి ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తుందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా పిఆర్సీ ఇవ్వటంలో, డిఎలు మంజూరు చేయడంలో, నూతన పెన్షన్ విధానం రద్దు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను రాష్ట్రంలో అమలుచేసి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఆశ్రమ , గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ క్యాంపైన్ లో టీఎస్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, రాజు, వీరబాబు, జుబేదాబేగం, యాదగిరి, చారి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు.




**పాలేరు ఆర్.సి జూలై14 ప్రజా జ్యోతి** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ.. సిపిఎం ఆధ్వర్యంలో జులై 15 హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని యడవల్లి పద్మారెడ్డి భవనంలో జరిగిన సిపిఎం సెంట్రల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూఎన్నికల ముందు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ప్రతి సంవత్సరం లక్షల్లో ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, ఎన్నికల ప్రచారంలో ఉదరగొట్టే ప్రసంగాలు చేసి, యువత ను ఓటర్లుగా ఉపయోగించుకొని తర్వాత యువతకు ఉద్యోగాల భర్తీకి ప్రసక్తే లేకుండా దాటేస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితులలో నిరుద్యోగ యువతకు సరైన ఉద్యోగాలు అవకాశాలు లభించాలని కోరుతూ..ఈనెల 15 హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో జరిగే మహాధర్నాకు అత్యధిక సంఖ్యలో యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకన్న,ఎస్. కే. బాబు, గన్య నాయక్, వెంకటయ్య, నరసింహ నాయక్, కర్ణబాబు, జివ్వాజి శ్రీను, ప్రతాప్, ప్రసాద్, పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

- దినచర్యలో విద్య, క్రీడలకు సమప్రాధాన్యత ఇవ్వాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి
- కూసుమంచి మండలం గట్టుసింగారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పాలేరు ఆర్.సీ జూలై14 ప్రజా జ్యోతి** చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టి విద్యతో పాటు క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వంట గదిని తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు, ప్రతి రోజు వండుతున్న భోజన పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వండుతున్న ఆహార పదార్థాల నిల్వ, కూరగాయాల నాణ్యత చూశారు. వంటశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం షాష్టికాహారం అందించాలని, నాణ్యమైన కూరగాయలను ఎప్పటికప్పుడు తాజావి వండాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు.పాఠశాలలోని విద్యార్థినులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా ధైర్యం గా చెప్పండని కలెక్టర్ ఆరాతీశారు. పాఠశాలలో గ్రౌండ్ వాటర్ ఇబ్బందితో నీటి సమస్య ఉందని వివరించారు. తక్షణమే స్పందించి కలెక్టర్ ఆర్.డబ్ల్యూ.ఎస్,గ్రౌండ్ వాటర్ అధికారులను చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కంప్యూటర్ గది, తరగతి గదులు, ఇతర గదులను పరిశీలించి వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ విద్యార్థినులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందించేందుకు ప్రతి కేజీబీవీలో క్రీడా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యార్థినులు ప్రతిరోజూ కనీసం రెండు గంటలు ఆన్‌లైన్ తరగతులను ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మాక్ టెస్టులు నిర్వహించి, విద్యార్థినుల ప్రతిభను అంచనా వేయాలని తెలిపారు. ప్రాథమిక అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవడం భవిష్యత్‌లో ఎంతో ఉపయోగ ప డుతుంద న్నారు. చ దివితేనే ఏదైనా సాధ్యం అవుతుందని, నిరంతర సాధనతో ఏ రంగంలోనైనా నైపుణ్యం సాధించవచ్చు అని విద్యార్థినులకు కలెక్టర్ గారు సూచించారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విద్య, క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థినులను తమ సొంత పిల్లలుగా భావించి, వారి చదువులో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంఈవో వీరయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా ముఠాపై పోలీసుల ఉక్కు పాదం

- ముగ్గురు అరెస్ట్ రూ 1.50 లక్షల విలువైన మూడు కిలోల గంజాయి స్వాధీనం
- సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం




**కల్లూరు, జూలై 14 : ప్రజా జ్యోతి**గంజాయి మత్తుకు అలవాటు పడి, సరఫరా చేస్తున్న కల్లూరు పట్టణానికి చెందిన షేక్ హబీబ్, బొడ్డు చందులు, మణుగూరుకు చెందిన తేజావత్ రమేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం తెలిపారు. గత ఏడాది 2025లో షేక్ హబీబ్ అనే నిందితుడు స్నేహితులతో కలిసి ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి వెళ్లి సన్నీ అనే వ్యక్తి దగ్గర నుండి గంజాయి కొనుగోలు చేసి కల్లూరులో చిన్న ప్యాకెట్లుగా చేసి త్రాగే అలవాటు ఉన్నవారికి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించరాని తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత హబీబ్ కొద్దికాలం బాగానే ఉంటూ కల్లూరులోని ఒక రెస్టారెంట్లో పనిచేశాడని, ఇటీవల ఎటువంటి పని లేకపోవడంతో మణుగూరు అత్తగారింటికి వెళ్ళినప్పుడు పాత స్నేహితుడైన తేజావత్ రమేష్‌కలువగా కలిసి ఇరువురు గంజాయి సేవించారని, దాంతో మరల అలవాటు పడి, కల్లూరు వచ్చిన తర్వాత గంజాయి కోసం బొడ్డు చందు ని సంప్రదించగా చందు కొద్దిమొత్తంలో 500 రూపాయలకు ముద్దునూరు లో తెచ్చి ఇచ్చాడని, కానీ ధర ఎక్కువగా ఉండడం, గంజాయి తక్కువ రావడంతో హబీబ్, చందులు మరల ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి కి జులై 7న వెళ్లినారని, అలా వెళ్ళుటకు వాహనం ఏర్పాటు చేసినందుకు తేజవత్ రమేష్ గంజాయిలో వాటా అడగటంతో 500 గ్రాములు తేజవత్ రమేష్ కి ఇచ్చారని తెలిపారు. కల్లూరు వచ్చిన తర్వాత అట్టి గంజాయిని అమ్ముటకు చందు ద్వారా పేరవంచ గ్రామానికి చెందిన ప్రవీణ్, చిన్న ప్రవీణ్, హరీష్‌లను సంప్రదించగా వారు ఒప్పుకున్నారని, దాంతో తేజావత్ రమేష్ దగ్గర ఉన్న అరకేజీ కూడా తెప్పించి, ముగ్గురు కలిసి మొత్తం మూడు కేజీలు అమ్మి మల్కనగిరి వెళ్లి మరలా పెద్ద మొత్తంలో లాభాల దురుద్దేశంతో హబీబ్, చందు, రమేష్ లు జులై 13 న బండిపై పేరువంచ వెళ్లుచుండగా షుగర్ ఫ్యాక్టరీ దగ్గర వాహనాలు తనిఖీలో గంజాయితో పోలీసు పట్టుకున్నారని తెలిపారు. ఇట్టి గంజాయి విలువ ఒక కేజీ రూ 50 వేలు చొప్పున మొత్తం మూడు KG లు రూ 1,50,000 ఉంటుందని తెలిపారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో లో ఎస్సై హరిత, హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, లక్ష్మీపతి, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, సత్యనారాయణ, రఫీ, విజయ్, రంగారావు లు సహకరించినందున అభినందించారు. గంజాయి అక్రమ కొనుగోలు చేసిన, రవాణాకు పాల్పడిన, విక్రయించిన, సేవించిన నేరామని వారిపై చట్టరీత్య చర్యలు కఠిన చర్యలు చేపట్టబడతాయని అన్నారు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారి సమాచారం తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడుతుందని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.


## నేటి ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మధిర నియోజకవర్గంలోనీ మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి నేటి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు తెలిపారు. వివిధ గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభోత్సవాలకు ఎంపీ వస్తున్నారు అని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలనిఆయన కోరారు.

- పిల్లలపై అధిక భారం పెడుతున్న ప్రైవేట్ పాఠశాలలు
- చదువు తక్కువ, పుస్తకాల బరువు ఎక్కువ
- అధిక బరువుతో అనారోగ్యానికి గురవుతున్న పిల్లలు
- అధిక పుస్తకాలు ఇచ్చి అధిక డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు
- బయట మార్కెట్ కంటే ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలకు అధిక డబ్బులు వసూళ్లు
- ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు
- ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి
- కోరుతున్న మండల ప్రజలు



# ప్రైవేట్ పాఠశాలల్లో... పుస్తకాల మోత బరువు

● బోనకల్, ప్రజాజ్యోతి

**పిల్లలు చిన్న వయసులోనే అధిక బరువున్న పుస్తకాల సంచులు మోయడం అనేది వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అసలు స్కూల్ బ్యాగ్ బరువు ఎంత ఉండాలన్న విషయాన్ని ప్రైవేట్ పాఠశాలలు తెలుసుకోవాలి. ప్రస్తుత రోజుల్లో బడి పిల్లలు స్కూల్ కి పుస్తకాల సంచులు మోసుకెళ్తున్నారో...బియ్యం బస్తాలు మోసుకొని వెళ్తున్నారో అర్థం కానీ పరిస్థితులు ఉన్నాయి.**

పిల్లలు వారి చిట్టి చిట్టి భుజాల మీద ఏనుగులు మోసే అంతా బరువుని పెడుతుంటే వారు వంగి పోయి నడుస్తున్నారు. ఇది మనకు నిత్యం ఏదోక స్కూల్ దగ్గర కనిపించే దృశ్యాలే. పుస్తకాల మోత బరువుతో పిల్లలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న వయసులోనే బరువులు ఎక్కువగా మోయడం వల్ల వారు శారీరకంగా అనారోగ్య సమస్యలకు లోనవుతున్నారు. ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న నాలుగో తరగతి విద్యార్థి తన బ్యాగ్‌లో రోజూ 30 కంటే ఎక్కువ పుస్తకాలు మోస్తున్నాడంటే ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. రోజురోజుకీ బరువు పెరుగుతుందే తప్ప తగ్గని పరిస్థితి నెలకొంది. దీనితో పిల్లలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పిల్లల సంచుల్లో ఉండే బరువు వల్ల వారిపై పడే ప్రభావం తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. మెడ నొప్పులు, వెన్ను బాధలు, అలసటతో పాటు ఎదుగుదలపై ప్రభావం పడే సూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. కొందరికి ఎత్తు పెరగకపోవడం, శరీర ఆకృతి సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం వంటి ప్రభావాలు కూడా వచ్చే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో చదువులు తక్కువ పుస్తకాల బరువు ఎక్కువ అనే విమర్శలు మండలంలో జోరుగా విమర్శలు వస్తున్నాయి. ప్రవేటు పాఠశాలల్లో పిల్లలకు అధిక పుస్తకాలు ఇచ్చి బయట మార్కెట్ అంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. స్కూల్ బ్యాగ్ బరువు ఎంత ఉండాలో ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. అయినా సరే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అవి ఏమి పాటించడం లేదు. అధికారులు కూడా





ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు కూడా మరిచారు. విద్యార్థి శరీర బరువుతో పోలిస్తే బ్యాగ్ బరువు 10 శాతానికి మించి ఉండకూడదు. కానీ ప్రస్తుతం చాలా స్కూళ్లలో ఈ నియమాలు పాటించడం లేదు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో బ్యాగ్ బరువు కనీసం 10 నుంచి 15 కిలోల వరకు ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ అధిక బరువుతో పిల్లల భవిష్యత్ ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదాలు చాలానే ఉన్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 1 నుండి 2 తరగతి పిల్లలకు 1.5 కేజీల కంటే ఎక్కువ బరువు మించకూడదు. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు 2 నుండి 3 కిలోలు ఉండాలి. 6 నుండి 7 తరగతి పిల్లలకు 4 కేజీలు, 8 నుండి 9 తరగతి పిల్లలకు 4.5 కేజీలు, 10వ తరగతి వారికి గరిష్టంగా 5 కేజీల బరువు మాత్రమే ఉండాలి. అయితే ఈ లెక్కలన్నింటిని మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతున్నాయి. ఒక్కో సబ్జెక్టుకి తక్కువలో తక్కువ వేసుకున్న కనీసం 5- 6 పుస్తకాలు ఉంటున్నాయి. దాంతో పుస్తకాల సంచి పెద్ద వడ్ల బస్తా సైజులో తయారవు తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్నత అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం అత్యవసరం. పిల్లల ఆరోగ్యం గురించి ఆలోచించడం కూడా ఉన్నత అధికారులకు చాలా ముఖ్యం. పిల్లలు స్కూల్ నుంచి ఇంటికి వచ్చాక సంచి మోసే శక్తి లేక అలసిపోయి ఉంటారు. కానీ కొంతమంది తల్లిదండ్రులు మాత్రం స్కూల్‌లో ఎంత బరువైన పుస్తకాలు ఉంటే అంతే ఉత్తమ విద్య పొందుతున్నారనుకునే భ్రమలో బతికేస్తున్నారు. ఇది తప్పు. చదువు మెరుగ్గా ఉండాలంటే బ్యాగ్ బరువు తప్పనిసరిగా తక్కువగా ఉండాలి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి పిల్లల పుస్తకాల బరువుపై పాఠశాల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయాలని మండలంలో పలువురు కోరుతున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి.?

## ఘనంగా శీతల సంబరాలు





**నెలకొండపల్లి, జులై 14 ప్రజా జ్యోతి:** నెలకొండపల్లి మండల వ్యాప్తంగా బంజారా గిరిజన తండాల్లో మంగళవారం శీత్లా పండుగ (దాటుడు) సంబురాలు ఘనంగా నిర్వహించారు. తమ గ్రామ దేవత అయిన శీత్లా భవాని మాతకు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ నైవేద్యాలు సమర్పించారు. వర్షాకాలంలో పశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, తండా సుభిక్షంగా ఉండాలని, తండ వాసులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని శీత్లా భవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ రోజున గిరిజనులు ధాన్యపు గింజలతో వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించడం అనాది నుండి ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిపారు. పూజ కార్యక్రమం అనంతరం డప్పు దరువుల నడుమ బంజారా మహిళలలు, పురుషులు తమ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ, ఆట పాటలతో ఆనందోత్సాహాల నడుమ ఈ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధా కృష్ణమూర్తి, గోబ్రియా నాయక్, భూక్య సితియా నాయక్, తేజావత్ మోహన్ రావు, మల్లికార్జునరావు, తేజావత్ కోటేశ్వరరావు, రిటైర్మెంట్ కండక్టర్ రమణ, పవర్ కోటేశ్వరావు, తండా పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.ఈ సాయినాథ్ కు ఘన స్వాగతం ఐ ఎన్ టి యు సి

- శాలువాతో సత్కరించిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి జూలై 14 (ప్రజా జ్యోతి)** నూతనంగా జె.వి.ఆర్. సి.హెచ్.పి.లో సెక్షన్ ఇంజనీర్ ఈ అండ్ ఎం గా బాధ్యతలు స్వీకరించిన సాయినాథ్ ని ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు స్వాగతం గా ఆహ్వానించి, వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, జె.వి.ఆర్. సి.హెచ్.పి.కి విచ్చేసిన సాయినాథ్ కి హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. గత కొంతకాలంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఈ అండ్ ఎం గా సేవలందించిన సోమశేఖర్, సత్తుపల్లి ఏరియా ఇంజనీర్‌గా బదిలీ కావడంతో, వారి స్థానంలో సాయినాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తూ, శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షాట్రాక్ బాబు, బ్రాంచ్ నాయకులు వేణునాద్, యస్వంత్ రెడ్డి, జేవిఆర్ సి ఎచ్ పి ఫిట్ సెక్రటరీ నగేష్, రమేష్, ఇక్బాల్, డి ఎల్ ఆర్ ఇంచార్జి సుభాని, శ్రీను ఐఎన్‌టీయూసీ నాయకులు మరియు పలువురు ఉద్యోగులు, పాల్గొని నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

## బస్సు దిగుతుండగా అదుపుతప్పి పడి పోయిన మహిళ

- తలకి గాయం ఆసుపత్రికి తరలింపు






**వేంసూరు జులై 14 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం లో మర్లపాడు రింగ్ సెంటర్ వద్ద బస్సు దిగుతుండగా కాలుజారి క్రింద పడ్డ మహిళ తలకి బలమైన గాయం కావటంతో ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది వివరలులోకి వెళితే కుంచపర్తి గ్రామానికి చెందిన 55 సంవత్సరాల మహిళా తిరువూరు నుండి సత్తుపల్లి కి వెళుతున్న బస్సులో కుంచపర్తి గ్రామంలో ఎక్కి మర్లపాడు గ్రామ సెంటర్ వద్ద బస్సు దిగుతుండగా అదుపుతప్పి కింద పడిపోవడం తో తలకు తీ వ్ర గాయాలు అయ్యాయి వెంటనే స్థానికులు బస్సు డ్రైవర్ కాండక్టర్ ఆమెను 108 లో ఆసుపత్రికి తరలించారు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు.

## ప్రభుత్వమే నిత్యావసర సరుకులు వంట గ్యాస్ కోడిగుడ్లు సరఫరా చెయ్యాలి

- మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా




**వేంసూరు జులై 14 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేష్‌రావుకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు అరకొర మెన్ చార్జీల వలన విపరీతంగా నష్టపోవాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వమే నిత్యవసర సరుకులు. వంట గ్యాస్. కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన పదివేల వేతనం హామీని తక్షణమే అమలు చేయాలనిరామకృష్ణప్రభుత్వాన్ని కోరారు అలాగే మధ్యా హ్నం భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలని ఈఎస్ఐ. పిఎఫ్. ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని సందర్భంగా రామకృష్ణ కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి మండల ప్రధాన కార్యదర్శి తెలగారపు రామారావు. తెలంగాణ మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ రహీమున్నీసా. సత్తుపల్లి మండల అధ్యక్షురాలు కుంట వెంకమ్మ. ప్రధాన కార్యదర్శి మహాదేవ లక్ష్మి. పూచి సీత. వసంత. శ్రీలక్ష్మి. మంగమ్మ. నరసమ్మ. రాజ్యలక్ష్మి. జీవ. కనకదుర్గ. కృష్ణవేణి. వెంకటరమణ. నసీమా తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 17న జరిగే వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు ఎండి జాకిరుద్దీన్



**మధిర ప్రజా జ్యోతి** ఈ నెల 17న ఖమ్మంలోని ఎఫ్సీఐ గోడంస్ దగ్గరలో ఉన్న ఎంబి ఫంక్షన్ హాల్ నందు జరిగే తెలంగాణ రాష్ట్ర ఆటో అండ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి జాకీరుద్దీన్ ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు మధిర ఆర్ వి కాంప్లెక్స్ సెంటర్ నందు ఉన్న ఆటో అడ్డాలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబులతో కలిసి మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఆటో కార్మికులను ఆదుకోకపోవడం దురదృష్టకరమన్నారు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయి అన్నారు ఒకవైపు కిరాయిలు రాక మరో వైపు కిస్తీలు కట్టుకోలేక ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు ఒక ఆటో రిజిస్ట్రేషన్ చేయించినప్పుడు ప్రభుత్వానికి దాదాపు 15 వేల నుండి 25వేల వరకు టాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. అందులోనుండి కేవలం 10 శాతం ఆటో కార్మికులకు కేటాయించి ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు. రాపిడో, ఓలా, ఓవర్ లాంటి మాధ్యమిక యాప్లను ప్రభుత్వమే తీసుకువచ్చి నిర్వహణ ఖర్చులు పోను మిగిలినవి ఆటో వారికే చెందిలా ఏర్పాటు చేయాలన్నారు. 2024 25 సంవత్సరాలలో కాలంలోనే ఓలా 3,000 కోట్ల రూపాయల లాభాన్ని ఓవర్ 2000 కోట్ల రూపాయల లాభాన్ని గడించిందన్నారు. శ్రమ చేయకుండానే లాభాలు ఏ విధంగా వస్తాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆటో కార్మికుల సమస్యలపై భవిష్యత్తు కార్యక్రమాలపై మహాసభలో చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఖమ్మం జిల్లాలోని ఆటో కార్మికులందరూ ఈ మహాసభకు హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు, మధిర మండల కార్యదర్శి ఊట్ల రామకృష్ణ మధిర మండల వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే బాబు, షేక్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి ని నాకు ఇప్పించండి సారూ...!

- ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలి.
- తహశీల్దార్ ఎదుట బాధిత మహిళ రైతు ఆందోళన



**నేలకొండపల్లి, జులై 14 ప్రజా జ్యోతి :** నా భూమి నాకు ఇప్పించాలని మహిళ రైతు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కు వినతి ప్రతం'ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన ధీరావత్ పుష్పావతి కి చెందిన 2 కుంటల భూమిని పక్క రైతు ఆక్రమించుకున్నారని తహశీల్దార్, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అధికారుల సూచన మేరకు ఇరు వర్గాల వారు డిజిటల్ సర్వే. చేయించామని...సర్వే లో 2 కుంటలు సదరు రైతు భూమిలో ఎక్కువగా ఉందని నిర్ధారించారని పేర్కొన్నారు. కానీ సంబంధిత అధికారులు తన భూమి ని అప్పగించే విషయంలో పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెందిన భూమిని తమకు అప్పగించాలని...అదే విధంగా ఆక్రమించిన సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు తమకు న్యాయం చేయకుంటే ప్ర త్యక్ష ఆందోళన చేస్తామని..అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## గురుకుల బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్

- పరిశుభ్రత భద్రతపై రాజీ లేదన్న సాయి కృష్ణారెడ్డి
- మౌలిక వసతులపై సమగ్ర పరిశీలన



**కల్లూరు, జూలై 14: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల జూనియర్ కళాశాల హాస్టల్ ను మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు హాస్టల్ లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు పరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వహణ భద్రత ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీ లో భాగంగా భోజనశాల వంటశాల క్రీడా ప్రాంగణం మురుగునీటి పారుదల వ్యవస్థ హాస్టల్ ఆవరణను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన సురక్షితమైన ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన కమిషనర్ అందుతున్న ఆహారం నాణ్యత త్రాగునీటి సౌకర్యం వసతి పారిశుద్ధ్య క్రీడా సదుపాయాలపై ఆరా తీశారు. సమస్యలు ఉంటే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టల్ పరిసరాల్లో దోమల నివారణ చర్యలు వ్యర్థాల నిర్వహణ మురుగునీటిపారుదల వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం పరిశుభ్రత భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు అనంతరం హాస్టల్ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించి కమిషనర్ విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీల్లో ప్రిన్సిపాల్ పి. కనకదుర్గ ఉప ప్రిన్సిపాల్ బి. పద్మ శానిటరీ ఇన్స్పెక్టర్ కె. రమేష్ హాస్టల్స్ సిబ్బంది సిహెచ్. త్రివేణి శారీరక విద్యా ఉపాధ్యాయురాలు ఎస్. పద్మ తదితరులు పాల్గొన్నారు

## సర్ కార్యక్రమం పాల్గొన్న వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి



**వేంసూరు జులై 14** అరసర్లపాడు గ్రా మంలో సర్ ప్రోగ్రాంలో పాల్గొని అవగాహన కల్పించిన వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఆడసర్లపాడుగ్రామంలో 252,253, బూత్ లలో వాటర్ లిస్టు పరిశీలన లో బి యల్ ఓ లు , ఉపేంద్ర, అనంతరాణి, లతో కాసర చంద్రశేఖర్ రెడ్డి, బి యల్ ఓ లు జెట్టి రామారావు, పరిగడుపు వెంకటేశ్వరరావు తో కలసి పరిశీలించటం జరిగినది.